
నడివయసు దాటిన నేను, ఈ పినాకినీ ఎక్స్‌ప్రెస్‌లో కూర్చుని, నెల్లూర్లో కలవబోయే నా పాత స్నేహితుల్ని తలచుకుంటూ ఇలా ప్రయాణం చేయడం... ఎంత ప్రియంగా వుందో!

అస్తమిస్తున్న సూర్యుణ్ణి చూస్తుంటే హఠాత్తుగా, నా మెదడు పొరల్లో దాక్కున్న ఓ అవాంఛనీయ సంఘటన చప్పున బయటకొచ్చేసింది... దాదాపు ఆర్నెల్ల య్యుంటుందేమో! నెల్లూరులో ఒక పెళ్లికి హాజరై, జయను చూడాలనిపించి, తన నర్సింగ్ హోమ్‌కి వెళితే, అక్కడంతా అలజడిగా వుంది. నేరుగా తలుపు తోసుకుని లోపలికెళ్లింది తను.

జయ తన ఛెయిర్లో నిరారుగా కూచుని వుంది. ఇద్దరు వ్యక్తులు ఆమె కెదురుగా కూర్చుని, ఏదేదో చేతులు తిప్పుతూ మాట్లాడు



# సన్మానం

తున్నారు. వాళ్ల వెనుక అయి దారుమంది యువకులు నిల్చుని వాళ్లల్లో వాళ్లు మాట్లాడుకుంటు న్నారు. అంతా గందరగోళం గా, ఒకరు మాట్లాడేది మరొక రికి అర్థంకాకుండా వుంది.

నా ప్రవేశంతో గదంతా ఒక్కక్షణం నిశ్శబ్దమై పోయింది. అసలు విషయం ఆ తర్వాత జయ చెప్పాక కానీ అర్థంకాలేదు నాకు.

ఆరోజు జయశ్రీ వృత్తి చరిత్రలో బ్లేక్ స్పాట్ పడింది. పేద స్త్రీ ఒకామె కాన్పు నొప్పులతో ఆస్పత్రిలో చేరింది. ఉమ్మనీరు పోవడంతో, బాగా టెన్షన్‌తో... చివరి కెలాగో సాయంత్రా నికి సుఖప్రసవం జరిగిపోయింది. పేదవాళ్లు కదా పోనీలే... ఎలాగో ఇబ్బంది లేకుండా అయిపోయిందని సంతోషపడ్తూ చేయి కడు క్కుని, బిడ్డని ఇంక్యుబేటర్‌లో ఒక గంటసే పుంచి, తర్వాత తల్లికిచ్చి పాలు పట్టమని నర్సు లకి చెప్పి, జయశ్రీ బయటకెళ్లిందట.

అప్పటికి డ్యూటీలో ముగ్గురు నర్సులు న్నారు. ఒక నర్సు డెలివరీ టైంలో జయశ్రీకి సాయపడినామె. రెండో నర్సు బిడ్డని క్లీన్ చేసి నామె. మూడో ఆమె డెలివరీ రూంలోనున్న నర్సు నడిగి, కేస్ షీట్‌లో వివరాలు వ్రాసినామె. బిడ్డ మగపిల్లాడు అని వ్రాసాక, మిగిలిన వివ రాలు వ్రాసి ఆ కేస్‌షీట్‌ని మంచం ప్రక్కన పెట్టి వెళ్లిపోయింది.

రిలీవింగ్ నర్సు లేటుగా రావడంతో ఆమె తో గొడవపడ్తూ, డ్యూటీ హేండోవర్ చేయడం లో శ్రద్ధ చూపించలేదు. డే నర్సు, నైట్ డ్యూటీ లో వున్న నర్సు బిడ్డని ఇంక్యుబేటర్‌లో ఒక పూట వుంచమన్నారేమోననుకొని, బిడ్డకు ఆహా రం ఇచ్చుకుంటూ, ఇంక్యుబేటర్ రూములో కూర్చుంది. వార్డు నర్సు తన డ్యూటీ ప్రకారం వార్డు కెళ్లింది. బంధువులంతా బిడ్డని చూడాలనే కోరికతో అడిగితే, గుడ్డలో చుట్టి తీసుకొచ్చి అందరికీ ఒకసారి చూపించి, మరలా తీసుకెళ్లి ఇంక్యుబేటర్‌లో పెట్టింది నైట్ నర్సు.

డాక్టరు జయ ఉదయం వచ్చేసరికి డెలివరీ రూముకి ఎదురుగా వున్న గది నిండా పేషెంటు చుట్టూ మనుషులున్నారు.

పుట్టింది 'మగపిల్లాడైతే' ఆడపిల్లని తెచ్చిచ్చా రేమిటని గొడవ పెడుతున్నారు వాళ్లు. నిజానికి పుట్టింది ఆడపిల్లే. కానీ కేస్‌షీట్‌లో మగపిల్లాడని వ్రాసినందువల్ల ఈ గొడవ రేగింది. జయశ్రీ తన కన్సల్టేషన్ ఛాంబర్‌కి వచ్చి, వాళ్లని పిలి పించి పుట్టింది ఆడపిల్లేనని, తాను చూసాననీ చెప్పి ఒప్పించాలని చాలా ప్రయత్నం చేసింది. కానీ ఎదురుగా నిల్చొని మాట్లాడ్తున్న వ్యక్తి ఒప్పుకోలేదు. ఇన్ని మాటలెందుకు? మా పిల్లా డిని మాకు తెచ్చివ్వండని మొండిగా అంటు న్నాడు.

"మీకు పుట్టింది ఆడపిల్లయితే, ఎవరికో పుట్టిన మగపిల్లాడిని తెచ్చిస్తే మీకు ఆనం దమా?" ఆ గదిలోనే నిల్చుని వున్న నర్సు రోజీ అడిగింది. రోజీ మాటలతో అందరూ రెచ్చిపో

డా॥ పెళ్లకూరు జయప్రద సోమిరెడ్డి

యారు మరోసారి.

"ఏ అమ్మో కన్న బిడ్డ మాకెందుకమ్మా? మా బిడ్డే కావాలి. మగబిడ్డే కావాలి లేదా చెప్పండి... మా కుల పెద్దలతో చెప్పి, మీ మీద కేసు పెట్టిస్తాం...

జయ ఓపిగ్గా నచ్చజెప్పబోయింది.

"చూడు బాబూ! రత్నమ్మకి కాన్పు అయింది రాత్రి ఏడు గంటలకి. పుట్టిన బిడ్డ మీ ప్రక్క గదిలో ఇంక్యుబేటర్‌లో వుంది. మీ పేషంట్ లేబర్ రూము ఎదురు రూములోనే వుంది. మీ తర్వాత మరో కాన్పు జరగలేదు. బిడ్డను మార్చడానికైనా అవకాశం వుండాలి కదా.


జయశ్రీ మాటలు పూర్తి కాకుండానే రెచ్చిపోయారు నలుగురూ.

"మాకు అలా కాచుకుని చూడ్డమే పనా! అయినా మీ నర్సులు బిడ్డ తాలూకా వాళ్ళతో లాలూచీపడి, డబ్బాశతో చేసుండొచ్చు కదా!"... అన్నారు కోరస్‌లాగా.

"నర్సులలాంటి వాళ్ళయితే, పాతికేళ్లనుంచీ నా వద్ద పని చేస్తూ, ఇటువంటి పనులు ఎప్పుడో చేసుందురు. కాస్త ఆలోచించండి" మెల్లిగానే అంది జయ.

"అవన్నీ మాకు తెలీదు, కేస్‌షీట్లో మగబిడ్డ అని ఎందుకు వ్రాశారు?" అంటూ కేస్‌షీట్ జిరాక్స్ చూపించాడు ఒకతను. విస్తుపోయింది జయశ్రీ... ఇది ప్రీప్లాన్ అని అర్థమైపోయింది. లేకపోతే కేస్‌షీట్‌ని జిరాక్స్ తీయాల్సిన అవసరమేముంది?

"నామీద నమ్మకం లేదా? నేను చూశాను



ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో పద్మశాలి కళ్యాణమండపంలో తెలుగు సాహితీ సదస్సు ఏర్పాటుచేసిన సభలో 'సదాశివ కావ్యసుధ' గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న డా॥ లక్ష్మణమూర్తి. చిత్రంలో ఘనపురం మురళీధర్, కె. భీమయ్య, డా॥ తిరుమల శ్రీనివాసాచార్య, కె. నారాయణగౌడ్, తాళ్లపల్లి మురళీధర్‌గౌడ్ ఉన్నారు.

ఆ బిడ్డ ఆడపిల్లే..."

"మీ మీద నమ్మకం లేకపోతే పదిహేనేళ్ల నుండి మీదగ్గరకే ఎందుకొస్తున్నాము" నిష్టూరంగా అన్నాడామె భర్త.

పదిహేను సంవత్సరాలంటే తక్కువ కాలం కాదు. అయినా వాళ్లు అనుమానిస్తున్నారంటే, ఇక్కడ మోసమైనా జరిగుండాలి లేదంటే వాళ్లది మోసపు పన్నాగమైనా అయ్యుండాలి.

ఆ రోజు వాళ్లంతా వెళ్లిపోయాక జయను చూస్తుంటే జాలేసింది. పైకి గంభీరంగా వున్నా లోలోపల టెన్షన్ పడుతోంది.

"జయా! ఆ రోజు నువ్వే వాళ్లతో ఆడపిల్ల అని చెప్పివుంటే పోయేది" అన్నాను.

"ఎంతసేపటికీ మాకు తల్లీ, బిడ్డనూ రక్షించాలనే తాపత్రయమే తప్ప, ఏం బిడ్డ పుట్టిందో చూద్దామన్న తపన వుండదు కదా"... అయినా చూశాను. కానీ ఏం లాభం? పేషెంటు తాలూకూ వాళ్లతో తల్లీ బిడ్డా క్షేమం అని చెప్పానే కానీ, ఆడపిల్ల అని చెప్పలేదు... అదే ఇప్పుడు పొరబాటై పోయింది" నిట్టూర్చింది జయశ్రీ.

"అసలు ఆ నర్సు అయినా, ఆడపిల్లని మగ పిల్లాడని ఎలా చెప్పింది?" నా అనుమానాన్ని బయటపెట్టాను.

"అదా?... ఈ పేషెంటుకి ఇంటివద్దే ఉమ్మనీరులో మస్టు పోవడంతో... కన్నాక ఆ బిడ్డ రెండు తొడల మధ్య మస్టు నల్లగా, ముద్దలా కనబడడం... అది చూసి రోజీ మగబిడ్డ అనుకోవడం జరిగింది.

"అయితే ఇప్పుడింతకీ వీళ్లేమంటున్నారు?" అడిగింది తను.

వాళ్లు నమ్మి చేస్తున్నారో, కావాలని చేస్తున్నారో అర్థం కావడం లేదు."

"అయితే వాళ్లు నీ నుండి ఏదో ఆశిస్తున్నారని నీ అనుమానమా? అది వాళ్ల బిడ్డేనని వాళ్లు నమ్ముతున్నారా? డబ్బిస్తే వెళ్లిపోయుండే వాళ్లా?"

"అవును. తల్లీతండ్రీ రెండు రోజులు గొడవ తర్వాత మూడో రోజు డిస్చార్జి చేయించుకున్నారు. ఆ తర్వాత డబ్బుకోసం ఏ లాయరు పురికొల్పాడో!... మరలా మొదలు..."

"నువ్వే ముందు న్యూసెన్స్ కేసు పెట్టాల్సింది."

"అవును... పొరబాటు చేసారు మావారు. మావారి ఫ్రెండ్ ప్రభాకర్ చెప్పనే చెప్పారుట. పోనీలే అమాయకులు. కేస్ పెడ్తే అప్పుడు మన సంస్కారం ఏమయినట్టు?" అని నా నోరు మూసారు.

"మీరు పాటించిన సభ్యతకు మంచి సన్మానమే జరిగింది"

"నిజమే. వాళ్లు పేదవాళ్లు కదాని పీడియాట్రీషియన్ని పిలిపించలేదు. బిడ్డ ఏడవడం కాస్త లేటయినా నా ఏడుపేదో నేనేడ్చి, ఆ బిడ్డను రక్షించానుగానీ, వాళ్లని ఆర్థిక ఇబ్బందికి గురి చేయాలనుకోలేదు. పిల్లల డాక్టర్ వచ్చుంటే నాకు ఎవిడెన్స్ వుండేది"

"జయా! దిగులుపడకు... ఏమవుతుంది? న్యాయం వైపే కేసు నెగ్గుతుంది."

"అదేంలేదు పుట్టింది ఖచ్చితంగా ఆడపిల్లే. అలా అని డి.ఎన్.ఎ. టెస్ట్ నా ఖర్చులతోనే చేసి చూపిస్తాను. కాకపోతే ప్రతిరోజూ, ఇలా కుల పెద్దలనీ, పార్టీనాయకులనీ వచ్చి, వేసిన ప్రశ్నలే వేసి, నిలదీసి అడుగుతూంటే జవాబు చెప్పాల్సి రావడం... విసుగ్గాను, బాధగానూ వుందంతే!

పైగా పేపర్ల కెక్కడం,... చదివిన వాళ్లందరికీ... నేను... నిజం చెప్పి ఒప్పించలేనుకదా!... ఇదో బ్లాక్‌స్పాట్‌లా మిగిలిపోతుందేమో!"

"ఛ... ఛ... పేపరులో వచ్చినవన్నీ నిజమెలా అవుతాయి? పేపర్లకి సెన్సేషనల్ న్యూస్ కావాలి. అంతే. నిజం అక్కరలేదు. కాయిన్‌కి రెండువైపుల చూడరుకదా వాళ్లు..."

పేషంట్‌తో సరే తప్పదనుకో! వాళ్లతో పోరాడుతుంటే మరో ప్రక్కన ఈ పేపర్ వాళ్లతో ఓ న్యూసెన్స్. అక్కడ కులపు వాళ్లంతా మీటింగు పెట్టారంటే, టీవీ ఛానల్ వాళ్లు వీడియో తీసారంటే – ఇలా న్యూసెన్స్ చేసి నా మీద సానుభూతి చూపించి, నా దగ్గర డబ్బు లాగాలని చూసారు" వేదన నిండిన గొంతుతో అంటూంటే బాధేసింది.

"మొత్తం సమాజానికే అంటుకున్న బురద ఇది జయా! దాన్నిక వదిలెయ్. నీ ఓ.పి. పేషెంట్స్‌ని ఏం చేసావ్?" టాపిక్ మార్చాలని చూసింది తను.

"ఈ రోజేంటి? నాలుగు రోజుల్నుండి నో అపాయింట్‌మెంట్స్. ఈ మూడ్‌తో పేషెంట్స్‌నేం చూడగలను? ఈ సమావేశాలతోనే రోజు గడిచిపోతోంది. పద ఇంటికెళ్దాం ఇక" నిట్టూర్చి లేచింది జయ.

వెళ్తూ వెళ్తూ చరిత్ర సృష్టించిన ఆ బిడ్డ తల్లిని చూడ్డానికని గదిలో కెళ్తే... ఆమె బిడ్డను గుండెలకు హత్తుకుని పాలిస్తూవుంది.

"ఈ బిడ్డ... నీ బిడ్డ కాదటకదా, నాకిచ్చేస్తావా సాక్కుంటాను" అని తను అన్నప్పుడు...

"నా బిడ్డను నాకు తెచ్చివ్వండి... ఈ బిడ్డనిచ్చేస్తాను అని అన్లేదామె. అప్రయత్నంగా బిడ్డను గుండెలకి హత్తుకుంది.

"చూసావా? ఆ తల్లికి తన బిడ్డేనని తెలుసు. వాళ్ల బంధువులు చూసారన్నావు కదా! వాళ్ల సాక్ష్యం తీసుకోలేకపోయావా?" దయగా అంటే...

"వాళ్లేమంటారు? బిడ్డను గుడ్డలో చుట్టి చూపించామంటారు" నడుస్తూ అంది జయ.

"సర్లే వదిలెయ్... కాసేపు రిలాక్సవు. మరీ అంతలా ఆలోచించకు".

ఇల్లు చేరి స్నానం చేసి, కాఫీ తాగుతూ రిలాక్సవుతుండగా... సి.ఐ. వచ్చాడని కబురొచ్చింది.

సి.ఐ.తో బాటు పేషెంటు రత్నమ్మ తాలూకు మనుషులు కూడా వున్నారు. అంత భారీ మనిషైన సి.ఐ.తో కూడా ఏమాత్రం జంకు లేకుండా... దబాయించి మాట్లాడుతున్నారు.

"చూడండయ్యా!... మీరు కాస్త నిదానిస్తే, ఆమె తన ఖర్చుతోనే, డి.ఎన్.ఎ. టెస్ట్ చేయించి, నిరూపిస్తామని అంటున్నారు కదా. ఆ టెస్ట్ కిచ్చేసి మీరు డిస్చార్జి చేయించుకుని వెళ్లండి" సి.ఐ. వాళ్లకి నచ్చ చెప్పాలని చూస్తున్నాడు.


"పెద్దోళ్లు పెద్దోళ్లు అంతా ఒకటే! మేము వెళ్లం... ఆ తర్వాత మా గోడు ఎవరు చూస్తారు? విసురుగా అడిగాడు రత్నమ్మ భర్త.

ఈ సారి సి.ఐ.కి బాగా కోపమొచ్చింది.

"ఈ కేస్ పూర్తయ్యేదాకా మీరు ఇక్కడే వుంటారా? వుండి తేల్చుకుంటారా?... తేల్చుకోండి. అట్లాంటప్పుడు కేసు పెట్టి పోలీసుల్ని ముగ్గులోకి లాగడమెందుకు...?"

"అయితే మా బిడ్డతో పాటు మేమూ వస్తాము. అక్కడే మతలబు జరక్కుండా చూడ్డానికి."

"బిడ్డను పంపేది లేదు. బిడ్డరక్తమూ, మీ




రక్తమూ పంపిస్తాము" ఈ సారి సి.ఐ. కాస్త తగ్గి అన్నాడు.

జయ మౌనంగా కూర్చుంది.

"అయినా సరే మా మనిషి ఒకరొస్తాము..."

"ఎక్కడికి?"

"బొంబాయికి"

"ఓ.కే. మీ ఖర్చుతో మీరు నిరభ్యంతరంగా రావచ్చు"

"సరే! నాకు కూడా మీ ప్రొటక్షన్ కావాలి" జయ నిశ్శబ్దం బద్దలుకొట్టింది.

"చెప్పండి"

"వాళ్లు బ్లడ్‌బ్యాంకుకు వెళ్లేదారిలో మరో బిడ్డను తల్లి పక్కన పెట్టకుండా చూడండి ప్లీజ్..."

"అదెట్లా పెడ్తామమ్మా? అదెట్టా వీలవుద్ది? మాకు అలాంటి బిడ్డ ఎక్కడ దొరుకుతుంది?" విసురుగా అన్నాడు తండ్రి.

"ఎలా ఏమిటి? ఈ బిడ్డను ఎలా మార్చామని అనుకుంటున్నారు మీరు? అలాగే ఇదీ" జయ సభ్యత చాటున దాచుకున్న కోపం ఇలా బయటపడింది.

ఇన్‌స్పెక్టరు అక్కడితో ఈ టాపిక్ క్లోజ్ చేయాలని అనుకున్నట్టున్నాడు. "ఓకే! డాక్టర్... అలాగే మా కానిస్టేబుల్ ఈ రాత్రికి ఈ రూము దగ్గర కాపలా వుంటాడు... మీరు బిల్ వేసి వ్వండి... ఏమయ్యా! మీరు బిల్ కట్టేసి రేపు వెళ్లాలి. మా ఇన్స్‌పెక్టర్ వచ్చి మిమ్మల్ని బ్లడ్ బ్యాంకుకు తీసుకెళ్తారు. అక్కడ మీది, మీ బిడ్డది బ్లడ్ సాంపుల్స్ తీసుకున్నాక ఒకరు ఆ సాంపుల్స్‌తో వెళ్లొచ్చు... రిపోర్టు వచ్చాక మరలా మీకు చెప్తాము."

"మీ బిడ్డ కాదని వస్తే"...?

"వస్తే, మీరు కేసు పెట్టున్నారుకదా కోర్టు చూసుకుంటుంది."

* * *

వెనుక సీట్లో బిడ్డ ఏడ్చిన శబ్దానికి ఉలిక్కిపడి, తేరుకున్నాను. ట్రెయిన్ గూడూరు దాటేసింది. ఇంకొంచెం సేపట్లో జయ వద్దకు వెళ్తానన్నమాట. ఎన్నిమార్లు ఫోన్ చేసినా, ఇంకా రిపోర్టు రాలేదని చెప్పేది జయ. ఇప్పటికైనా వచ్చిందో లేదో?

ఫ్లాట్‌ఫారం మీద నా కాళ్లు నడుస్తున్నాయి... నా మనసుకు మాత్రం అక్కడ వున్న జనం, పోర్టర్స్, కేకలు ఇవేమీ వినిపించడం లేదు. నామనసు దాని ధోరణిలో అది వుంది.

హడావిడిగా స్ప్రింగ్ డోరు తెరుచుకొని జయ గదిలోకి అడుగుపెట్టబోయిన నా కాళ్లు బ్రేక్ పడినట్లు ఆగిపోయాయి. చిత్రంగా జయ ఎదురుగా రమణయ్య, ప్రక్కసీట్లో రత్నమ్మ... ఆరునెలల బిడ్డతో...

వాళ్లను చూసి నేను ఆశ్చర్యపోతే, జయ నన్ను చూసి ఆశ్చర్యపోయింది... రా... రా... పద్మా... అదేమిటి? ఫోనయినా చేయకుండా...?"

"నీకు చిన్న సర్‌ప్రయిజిద్దామనీ" నవ్వుతూ చెయిర్ లాక్కుని కూర్చున్నాను.

"జస్ట్ వన్ మినిట్...!" అంటూ పేషెంటు వైపు తిరిగింది జయ. చూడు రత్నమ్మా! అప్పుడే నీకు గర్భం మంచిది కాదు. ఆ రోజు నీకు ఆపరేషన్ చేసున్నా బాగుండేది."

"యాడా"? ఈ మూక నన్ను చేసుకోనిచ్చాయా? మా ఆయన్ని రెచ్చగొట్టి, అన్ని కథలు చేస్తిరి. కేస్, గీస్ అని నా ప్రాణం తీస్తిరి... నాకేవో నా బిడ్డేనని నమ్మకమేనమ్మా!"

"నమ్మకమయితే, ఆ రోజు నోరెందుకు తెరవలేదు నువ్వు?" ఒళ్లు మండింది. ఆ రెండు మాటలు అడక్కుండా వుండలేక పోయాన్నేను.



ప్రముఖ కవి ఎస్.ఆర్. పృథ్వి రుబాయిల సంపుటి 'మౌనఘోష' ని ఆయన సతీమణి శ్రీమతి ఉషారాణి ఎల్లోరా గుహల్లో ఆవిష్కరిస్తున్న దృశ్యం. ప్రక్కన కవి ఎస్.ఆర్. పృథ్వి తదితరులు

మళ్లీ మాట్లాడలేదామె.

"నాకు తెలుసు... నీకు నీ బిడ్డేనని తెలుసునని... పరాయి భావమే నీలో వుండి వుంటే... నువ్వంత శ్రద్ధగా. ప్రేమగా పాలివ్వలేవు" నవ్వుతూ అంది జయ.

"ఏమిటో!... శనిబట్టి అట్టా అయింది" ఒక్క మాటలో తేల్చేసింది రత్నమ్మ.

జయకి వచ్చిన చెడ్డపేరుని. ఆ ఒత్తిడితో పాడయిపోయిన ఆమె ఆరోగ్యాన్ని ఎవరు బాగు చేస్తారు? ఇదే జయశ్రీ తన పేషంటుని ఇలా హెరాస్ చేసి, తర్వాత తప్పు తెలుసుకున్నానంటే ఆమెని క్షమించి వుండేవారా వాళ్లు?

డాక్టర్ల చేత వెట్టి చాకిరీ చేయించుకుంటూ కూడా ఈ సమాజం వాళ్లకి చేస్తున్న సన్మానాలా ఇవి?

"ఇంతకీ డి.ఎన్.ఎ. రిపోర్టు వచ్చిందా?" నాకొంత అర్థమయినా స్పష్టంగా తెలుసుకోవాలని అడిగాను... ఆ రాత్రి.

"నిన్ననే వచ్చింది... బిడ్డ రత్నమ్మ బిడ్డేనని తేలిపోయింది"

"మరి నువ్వు పేపర్ కివ్వలేదా" ముందుకు వంగి, కుతూహలంగానూ, కొంత కోపంగానూ ప్రశ్నించాను.

పశ్చాత్తాపపడుతున్నారులే – వాళ్ల పాపాన వాళ్లేపోతారు" అని తేల్చేసింది జయ. గుర్రుమంటూ చూశాను నేను జయవంక.

సామరస్యంగా ఏదయినా తేల్చుకోవచ్చుగాని, నోళ్లున్నాయి కదాని గొడవ చేయడం, కులపెద్దలున్నారు కదాని మోసం చేయాలని చూడ్డం... ఇదే నాకు నచ్చనిది.

"కాదులే పద్మా! డాక్టర్ల ట్రీట్‌మెంట్‌లో లూప్‌హోల్స్ వెతికి, కొంతమంది లాయర్లు పేషెంట్లని రెచ్చగొట్టి, తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. ఈ పేద, అమాయక పేషంట్లు మాత్రం డాక్టర్ల వద్ద నుండి డబ్బు రాబట్టాలని అప్పుచేసి, లాయర్లకు ఫీజులు చెల్లించి, చివరకు ఒట్టి వాళ్లవుతున్నారు.

"అయితే పాపం! నీకు కష్టమే ఇంక" గంపెడు సానుభూతి చూపించాను నా స్నేహితురాలి మీద. కానీ దాన్ని స్వీకరించలేదు జయ.

"జడ్జెస్ ఏమీ ఫూల్స్ కాదులే. చాలా భాగం కేసులు కొట్టేస్తున్నారు. పైగా... కష్టపడుతున్నది మేమే అయినా అది తాత్కాలికమే కానీ నష్టపోతున్నది మాత్రం పేషెంట్."

"నష్టమా?" విస్తుపోయి చూసాను.

"నిజం పద్మా! ఇలా డాక్టర్ల మీద కేసులు పెట్టుకుంటూ పోతే, సీనియర్ డాక్టర్లు, మంచి టాలెంటున్న డాక్టర్లు కూడా కష్టమైన కేసుల్ని తీసుకోవడం లేదు. అటువంటప్పుడు వీళ్లు ఏ గవర్నమెంటు హాస్పిటల్‌కో, సిటీకో పరుగెట్టాలి కదా!" అది పేషంట్స్ స్వయం కృతాపరాధానికి జరిగే నష్టమే కదా!

జయ ముఖం వంక చూశాను... ఆమె అన్నీ మర్చిపోయినట్టుంది. తన పేషెంట్స్ తన నిజాయితీని గుర్తించి, తిరిగి రావడమే చాలా రిలీఫ్‌గా వున్నట్టుంది జయకు.

"రేపుంటావా?" లేస్తూ అడిగింది.

"ఈసారి రెండు రోజులుంటాను..."

"ఏంటో! అంత దయ నా మీద"

"నీది పీడిత జాతికదా! సన్మానం చేస్తారేమో! చూసి పోదామనీ..."

తేలిగ్గా నవ్వేసింది జయ. ●